


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

ఆదివారం | 30 | జూలై | 2023 | పేజీలు : 6


# సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలి

- ఇసుక మేటలు వేసిన పొలాల్లో సర్వే చేయాలి
- మండలంలో యుద్ధప్రాతిపదికన రైతులకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి
- ముత్తారం మండల పర్యాటనలో మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు భరోసా అందించిన శ్రీధర్‌బాబు



ముత్తారం,జూలై 29 మనం న్యూస్ : భారీ వర్షాలు,వరదలతో ముంపుకు గురైన ప్రాంతాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండల కేంద్రం లోని శనివారం గుర్రాల వాగు వద్ద భారీ వర్షాలకు రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్టపోగా నష్టపోయిన పంటలను పరిశీలించిన అనంతరం ఆయనే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరద ముంపు ప్రాంతాలలో భారీ వర్షాలతో గోదావరి,మానేరు నదులు ఉదృతంగా ప్రవహించడంతో గోదావరి, మానేరు పరివాహక ప్రాంతాల్లో పంటల పొలాలు,ఇండ్లకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మానేరు నది పరివాహక ప్రాంతాల్లో వరద నీటితో పంటల పొలాల్లో ఇసుక మేటలు వేశాయని,ఇసుక మేటలు వేసి నష్టపోయిన పంట పొలాల సర్వేకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకృతి వైపరీత్యం కానీ మానవ తప్పిదంతో కానీ గత సంవత్సరం కూడా వర్షాలతో పంట నష్టపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం పంట నష్టం ఇవ్వలేదన్నారు. గత 8.9 సంవత్సరాలుగా రైతాంగం పంట నష్టపోయి ఉంటే రాష్ట్ర ప్రభుత్వాలు కానీ కేంద్ర ప్రభుత్వాలు కానీ ఇంతవరకు కూడా నష్టపరిహారం ఇవ్వకపోవడంతో బాధకరం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కండ్లు తెరిచి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని,దానికి తోడు జిల్లా కలెక్టర్ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కోరుతున్నామన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులకు పెట్టి ఏఈ,డీఈ,డీఈ,డీ లైన్ మెన్లతో పాటు అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. అదే విధంగా వ్యవసాయానికి సంబంధించిన అనేక గ్రామాల్లో వరద ఉదృతికి విద్యుత్ స్థంబాలు,వైర్లు నేలమట్టమై విద్యుత్ సరఫరా నిలిచి పోయిందని,ఈ క్రమంలో ముద్ధప్రాతిపదికన ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. వరదలతో ఇబ్బందులు పడ్డ రైతులకు,ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టి వారికి సాయం అందించాలని ఆయన కోరారు. మానే రు,గోదావరినదులు ప్రవహించే మంథని నియోజకవర్గంలోని పరివాహక మండలాలు,గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈజీఎస్ నిధులు కానీ ప్రత్యేక నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని,మానేరు పరివాహక ప్రాంతాలు దీర్ఘకాలికంగా కరకట్టడాలు కట్టినట్లయితే మానేరు వాగు ఉధృతి రైతు పొలాల్లోకి రాకుండా ఉండి ఇసుకమేటలు పెట్టకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మాజీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం సర్పంచ్,తుటి రజిత రఫీ,బియ్యాన్ని శివకుమార్,కోళ్ల విజయ్, వాజీద్ పాషా,గాదం శ్రీనివాస్,రాపెల్లి లింగయ్య,అనుము సమ్మయ్య,మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య,బాలు,మానేరు పరివాహ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు తక్షణమే
# రూ. 25వేల ఆర్థిక సహాయమందించాలి

### ఎమ్మెల్యే ఈటల రాజేందర్

- వరద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఈటల
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ



జమ్మికుంట, జులై 29 (మనం న్యూస్): భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద 25 వేల రూపాయల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, అంబేద్కర్ కాలనీలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముంపుకు గురై దెబ్బతిన్న రోడ్లు, ఇండ్లు, వరద కాలువను పరిశీలించిన ఆయన బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చి అధైర్య పడవద్దని ప్రజలకు ధైర్యం చెప్పారు. అనంతరం ఈటల మాట్లాడుతూ జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రతివర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులే నెలకొంటున్నాయన్నారు. మాటలు కోటలు దాటుతున్నాయి కానీ, చేతలు ఊరు కూడా దాటడం లేదని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. కొత్తపల్లి మిగతా 2లో..

## గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు

2 లో



# గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 29 (మనం న్యూస్): తుంపల్లి మొరం వాగులో గల్లంతయిన కౌశిక్, మోహన్‌ల జాడ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి వాగు వద్ద, బాలేశ్వర ఆలయం వద్ద చేపట్టిన గాలింపు చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు వేగవంతం చేయాలన్నారు. గాలింపు చర్యల్లో భాగంగా పెద్దవాగు ద్వారా కాగజ్ నగర్ వరకు గాలింపు కొనసాగు తుందన్నారు. ఎక్కడికక్కడ వాగు పరివాహక ప్రాంతాల్లోని అధికారులు గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గల్లంతయిన వారిని కనుక్కోవడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాలు కురిసినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రాంతాల్లో సంచరించేటప్పుడు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ తహసీల్దార్ రామ్మోహన్ రావ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు తక్షణమే రూ. 25వేల ఆర్థిక సహాయమందించాలి

మొదటి పేజీ తరువాయి..

నుండి అండర్ బ్రిడ్జి ద్వారా వర్షాకాలం భారీగా వరద నీరు వచ్చి హౌసింగ్ బోర్డ్ కాలనీ ముంపునకు గురవుతుందని కాలనీవాసులు తమ బాధలు ఎన్నిసార్లు అధికార పార్టీ దృష్టికి తీసుకువచ్చిన వారు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. హౌసింగ్ బోర్డ్ కు శాశ్వత పరిష్కారం చూపాలని లేకపోతే భవిష్యత్తులో మరింత నష్టం వాటిల్లే పరిస్థితి ఉంటుందన్నారు. నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తానని ప్రస్తుతానికి కాలనీలో నష్టపోయిన వారికి బియ్యాన్ని పంపించాల్సిందిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, సర్పంచ్‌లు నేరెళ్ల మహేందర్ గౌడ్, కంకణాల సురేందర్ రెడ్డి, జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కొత్తం సత్యనారాయణ రెడ్డి, పల్లెపు రవి దళిత నాయకుడు రాచపల్లి వెంకటేష్ మైనార్టీ నాయకుడు షఫీఖాన్ జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు తిరుపతి శ్రీనివాస్ బిజెపి నాయకులు మౌటం వెంకటేష్ సట్ల సునీల్ కుమార్ గౌడ్ గండికోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బండి నియామకం పట్ల సంబరాలు



హుజురాబాద్ రూరల్, జులై 29 (మనం న్యూస్): కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌ను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల హుజురాబాద్ బిజెపి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్ల సుమన్, రావుల వేణు, తుర్పాటి రాజు, పల్లెని దేవేందర్రావు, పోతుల సంజీవ్, యాల సంజీవరెడ్డి, సబ్బని రమేష్, గంగిశెట్టి ప్రభాకర్ యంసని శేఖర్, తుమ్మల శ్రీనివాస్ ,పంజాల మనోజ్, గంట సంపత్, బోరగల సారయ్య, గడ్డం సమ్మయ్య,వోడ్నాల చంద్రిక విజయ్, రాపాక రాజు, కుసుమ సమ్మయ్య, ములుగురి రాజు, తూర్పాటి సాంబయ్య, ఉమా శంకర్ కొయ్యడ పవన్, భాస్కర్ యాదవ్, తెలుకుంట్ల శ్రీనివాస్, గంగరాజు సాగర్ ,రాము, నాసాని కేశవ్, నరేంద్ర రావు, సువర్ణ రమాదేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలకు ఎజెండా పౌరసమాజమే ఇవ్వాలి

## ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్





హుజురాబాద్ రూరల్, జులై 29 (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రజలు ఆలోచించాలని, రాజకీయ పార్టీలకు ఎజెండా పౌర సమాజమే ఇవ్వాలని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పిట్టల రవీందర్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జర్నలిస్టు పరాంకుశం కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది ప్రజలు తెలంగాణ ఏర్పడింది.. సమస్యలు పరిష్కారం అవుతాయని అనుకుంటారు.. కానీ తెలంగాణ రావడం వల్ల సమస్యల పరిష్కారానికి ఒక మార్గం దొరికిందని ఆ మార్గంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మనం నడుస్తున్నామన్నారు. పౌర సమాజం ఆలోచన విధానం మారాలని ప్రజల ఎజెండాను రాజకీయాలు ప్రభావితం చేసినప్పుడే ఆయా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఆత్మగౌరవం కలిగిన తెలంగాణ గడ్డ ప్రజల ఆలోచన విధానం మారడం ద్వారా దేశానికి రాష్ట్రానికి దిక్సూచిలా హుజురాబాద్ పౌర సమాజం ఉండాలని ఆయన అన్నారు. తెలంగాణ సాధన తర్వాత కొంతమంది కేవలం విమర్శలే చేయడం మొదలుపెట్టారని అభివృద్ధి జరగాలంటే కేవలం విమర్శలే కాదు సూచనలు కావాలని తప్పులు చూపి అవి ఒప్పుగా ఎలా మారాలో తెలియజేయాలని ఆయన అన్నారు సమస్యలపై పౌర సమాజం యొక్క ఆలోచన విధానం మారాలని అప్పుడే ప్రజల యొక్క అవసరాలు పాలకుల అవసరాలుగా మారుతాయని ఆయన అన్నారు.

**: కాలువల్లో చేపలు పెంచే పైలెట్ ప్రాజెక్టుకు కృషి:**

తెలంగాణ ప్రాంతంలోని కాల్వల్లో చేపలు పెంచే పైలెట్ ప్రాజెక్టు కోసం కృషి చేస్తానని ఈ పథకం ఆరంభమైతే ఈ ప్రాంతంలోని 65 వేల మంది మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు దీనివల్ల హుజురాబాద్ హుస్నాబాద్ ప్రాంతాలు మత్స్యకారులు ప్రయోజనం పొందు తారని అన్నారు పౌర సమాజానికి తమకు కావలసిన అవసరాలు ఏమిటో మొదట తెలుసుకోవాలని అన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ మరిన్ని జరగాలని ఆ క్రమంలోనే ఆలోచన విధానాలు ముందుకు సాగాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కవిగా రచయితగా జర్నలిస్టుగా పిట్టల రవీందర్ చేసిన కృషి అనన్యమన్నారు. ఉద్యమ స్ఫూర్తితో జరుగుతున్న అభివృద్ధికి అందరూ మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి చైర్మన్ ఆవు నూరి సమ్మయ్య, నాయకులు ముక్కెర రాజు, ఈశ్వర్ రెడ్డి, పాక సతీష్, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట్రాజం, డిటిఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ జేఏసీ నాయకులు భీమోజు సదానందం, జర్నలిస్ట్ నాయకులు కోరెం సుధాకర్ రెడ్డి , ఇమ్మడి సంపత్ కుమార్ ,జ్యోతి రెడ్డి సురేందర్ , సమ్మయ్య, రవిశంకర్ శుక్ల , జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్

ఇల్లందకుంట, జులై 29 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద నీరు చేరి నష్టపోయిన బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గడ్డివాని పల్లి గ్రామంలో వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సైడ్ కాలువలు సక్రమంగా లేకపోవడంతో ఇండ్లల్లోకి వర్షపు నీరు చేరి నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అనేక మంది ఇండ్లల్లో విలువైన సామాగ్రితో పాటు నిత్యావసర సరుకులు నీటిలో తడిచి పనికి రాకుండా పోయాయని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రజల సమస్యల పట్ల దృష్టి సారించి, గ్రామంలో మురుగు కాలువలను నిర్మింపజేయడంతో పాటు నష్టపోయిన కుటుంబాలకు 30వేల రూపాయల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొర్ల సునీల్, వంగ రాజు, గుండా శేఖర్ రెడ్డి, రాజయ్య, కూకట్ల చిన్న రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్వల ప్రాజెక్టును మినీ లోయర్ డ్యామ్‌గా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్



తిమ్మాపూర్, జులై29(మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టును మినీ లోయర్ డ్యామ్ గా తీర్చి దిద్దడానికి తమ వంతు కృషి చేస్తామని, రైతులు మత్స్య కార్మికులు ఎలాంటి దిగులు చెందవద్దని రాష్ట్ర రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కల్వల ప్రాజెక్ట్ మత్తడి వద్ద పడిన గండిని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 60 ఏళ్ల క్రితం నిర్మాణం చేసిన కల్వల ప్రాజెక్ట్ మత్తడి వద్ద తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు నీటి ప్రవాహం పెరిగి గండి పడటం చాలా బాధాకర మన్నారు. ప్రాజెక్టు గండి ఘటనను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి 15 రోజులలో కల్వల ప్రాజెక్టు పనులకు నిధులు మంజూరు చేయుటకు కృషి చేస్తామన్నారు. లోయర్ మానేరు డ్యామ్ మాదిరిగా కలువల ప్రాజెక్టును మినీ లోయర్ మానేరు తయారు చేయుటకు అన్ని విధాల కృషి చేస్తామని మత్స్య కార్మికులు, రైతులు ఎలాంటి దిగులు చెందవద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితెల సతీష్ బాబు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, కల్వల సర్పంచ్ భద్రయ్య, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, అధికారు లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకురాలు పెద్ది సుష్మాకు డాక్టరేట్



హుజురాబాద్ రూరల్, జులై 29 (మనం న్యూస్):హుజురాబాద్ పట్టణానికి చెందిన అధ్యాపకురాలు పెద్ది సుష్మాకు రాజస్థాన్ కు చెందిన జగదీష్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాలా విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్‌ను ప్రకటించారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ విభాగంలో అధ్యాపకురాలిగా పని చేస్తున్న పెద్ది సుష్మా డాక్టర్ ఎస్. కె యాదవ్ పర్యవేక్షణలో 'పర్ఫార్మెన్స్ అండ్ ఏ వాల్యుయేషన్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ లర్నింగ్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మధుమిత తెలిపారు. పెద్ది సుష్మాకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రెడ్డి , అధ్యాపకుల బృందం అభినందనలు తెలిపారు.

# ప్రజల అవస్థలు ఎంపి, ఎమ్మెల్యేలకు పట్టవా..?

## టిపిసిసి నాయకులు సుజిత్ రావు

కోరుట్ల, జులై 29 (మనం న్యూస్):వరద బీభత్సం జరిగి పట్టణంలో దాదాపు ఎనిమిది వార్డు లు పూర్తిగా జలదిగ్బంధం అయి ఒక చోట ప్రాణ నష్టం జరిగి మూడు రోజులు గడిచినా ఇప్పటికి ఎమ్మెల్యే, ఎంపీ ముంపు ప్రాంతాలను పర్యటించక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని టిపిసిసి నాయకులు కల్వకుంట్ల సుజిత్‌రావు విమర్శించారు. వర్షాల వల్ల సర్వం నష్టపోయిన బాధితులకు సహాయం అందించడం మాటలా ఉంచి, కనీసం భరోసానిచ్చే వారే కరవయ్యారన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించి, యుద్ధ ప్రాతిపదికన ఇల్లు కూలిపోయిన వారిని గుర్తించి, వరదల్లో తీవ్రంగా నష్టపోయిన వారిని, ముంపు ప్రాంతాల్లో తలదాచుకుంటున్న బాధితులకు అండగా ఉండేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వర్షాల నేపథ్యంలో వాగు పరివాహక ప్రాంతాలైన హైదర్ గూడ, బెండపెల్లి, అరఫత్ పుర, గంగంపేట్, మహమ్మదియాపుర, అంబేత్కర్ నగర్, ముబిన్ పుర, సాయిరాంపురా కాలనీ, హాజీపురా ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవిచ్చిన అధికారులు, వరద ప్రమాదం గురించి ఆయా ప్రాంతాల ప్రజలకు ముందస్తుగా ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. వార్డుల్లో యువత తొందరగా అపదని గుర్తించి, జాగ్రత్తపడి వారి ప్రాణాలకు లెక్క చేయకుండా ముంపు కు గురియైన ప్రజలను కాపాడిన తీరు చాలా అద్భుతమని కొనియాడారు. వారు జాగ్రత్తపడకపోతే ఆస్తి నష్టం తో పాటు ,ప్రాణ నష్టం జరిగేదేనన్నారు. పూర్తిగా



ఇండ్లు కూలిన వారికి 20 లక్షల ప్రభుత్వ సహాయం, సామగ్రి పూర్తిగా కొట్టుకొని పోయిన వారికి 10 లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని సుజిత్‌రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు 17 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అక్బర్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజియోద్దీన్, రాష్ట్ర ఫీసర్ సెల్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, అబ్బు, అసిఫ్,రహమాన్, ఉమర్ ఖాన్, ఫాక్రోద్దీన్, రహీం పాషా, వాసిద్, ఫైసల్ , ఫెరోజ్, హాబీబ్ , ముజ్జు, రాజు, శివ, గంగాధర్, రాజేందర్, నరేశ్, గిరి, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్ ఇంటర్నేషన్ స్కూల్‌కు అవార్డు

కరీంనగర్, జులై 29 (మనం న్యూస్): స్థానిక లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ కు అత్యంత ప్రభావవంతమైన అభ్యసన పద్ధతులను అనుసరిస్తున్నం దుకుగాను గ్లోబల్ స్కూల్ లీడర్స్ కన్సార్టియం జ్యూరీ నిపుణులు 'బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ విత్ మోస్ట్ ఇంపాక్టింగ్ లెర్నింగ్ మెథడ్స్ అవార్డును అందించారు. ఈ సందర్భంగా అవార్డును స్వీకరించిన పాఠశాల చైర్మన్ ముస్తాక్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా స్పీకింగ్ ట్రీ, జాగో జీనియస్, కాలిగ్రఫీ కాంపిటీషన్, కరాటేతో పాటు అనేక రకాల పోటీల్లో విద్యార్థులు పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ అనేది కేవలం మార్కుల్లోనే ఉంటుందను కోవడం సరి కాదని, అలా భావిస్తే ఈ ప్రపంచం ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, థామస్ అల్వా ఎడిసన్ లాంటివారిని కోల్పోయేదేమోనని అభిప్రాయం వ్యక్తం చేశారు. పిల్లల మనసు, మెదడు దేనికి అనుగుణంగా ప్రతిస్పందిస్తుందో తెలుసుకొని, దానికి తగిన ప్రోత్సాహం అందిస్తూ, అందుకు సరిపోయే భవిష్యత్తును స్వయంగా విద్యార్థులే నిర్మించుకోవడంలో తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

## జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలి

### అర్హులైన వారికి ఇళ్ల స్థలం ఇవ్వాలి... జర్నలిస్టుల పోస్ట్ కార్డు ఉద్యమం



ఇల్లంతకుంట, జులై 28 (మనం న్యూస్): రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని వెంటనే అమలు చేయాలని టియుడబ్ల్యుజె ఐజెయు ఇల్లంతకుంట మండల అధ్యక్షులు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులు నేడు స్వరాష్ట్రంలో అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించే జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో సత్వరమే ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు హెల్త్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోజు రాజేందర్, ఏనుగుల మహేందర్, రాకం సుమన్, సాదుల నిరంజన్,పెద్దురి శ్రీనివాస్, వడ్డీక అనిల్, గుండ రవీందర్, వెగ్గళం రాధాకిషన్, కత్తి బాలయ్య, ఏనుగుల మహేందర్, తాడురి స్వామి, కందారం అంజనేయులు, జక్కుల శ్రీనివాస్, ర్యాగరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మహిళ విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా గంగా భవాని



జమ్మికుంట, జులై 29 (మనం న్యూస్):బిసి మహిళ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన సుక్కల గంగా భవాని నియమితులయ్యారు. ఈ మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్‌లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గంగా భవాని మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బి.సి. సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస చారికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రమ దోపిడీకి గురవుతున్న పంచాయితీ కార్మికులు

### వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



కరీంనగర్, జులై 29 (మనం న్యూస్):గ్రామాలలో ఏ చిన్న పని జరగాలన్నా పంచాయితీ సిబ్బంది గుర్తుకు వస్తారని, అలాంటి పంచాయితీ సిబ్బంది శ్రమ దోపిడీకి గురవుతున్నారని పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యా లయం వద్ద గత ఇరవై నాలుగు రోజులుగా నిర్వహిస్తోన్న సమ్మె శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఇరవై నాలుగు రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిం చడం బాధాకరమన్నారు. పిఆర్సిలో నిర్ణయించిన విధంగా మినిమం బేసిక్ వేతనాలు కూడా చెల్లించకుండా గ్రామ పంచాయితీలలో అన్ని పనులు చేయించుకోవడం ముమ్మాటికీ శ్రమ దోపిడీయే అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయితీ సిబ్బంది, కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూర అంజిరెడ్డి, కాశిపాక శంకర్, పడెళ్ళి సంపత్, మహేష్, లక్ష్మి, పోశమ్మ, రాజయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎండి చాంద్, మంద మహేష్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షేక్ శేహెన్షా, కమల్, తదితరులు పాల్గొన్నారు.

## కేబినెట్ సమావేశంలో కౌన్సిలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డీ నాయక్



రాజన్న సిరిసిల్ల, జులై 29, (మనం న్యూస్): ఈ నెల 31న జరిగే కేబినెట్‌లో మున్సిపల్ కౌన్సిల్ సమస్యల పరిష్మారంకు కృషి చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా చైర్మన్ భూక్యా రెడ్డి నాయక్ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సమస్యల పరిష్కారానికై మంత్రివర్గ సమావేశంలో చర్చించి శాసనసభ సమావేశంలో ఆమోదించాలని కోరారు. రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలో ప్రతి వార్డుకు అభివృద్ధి కోసం ఏడాదికి 50 లక్షల రూపాయల ప్రత్యేకనిధులు కేటాయించాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిలిచిపోయిననిధులు ప్రతి సంవత్సరం విడుదల చేయాలని కోరారు. హైదరాబాదులో చాంబర్ ఆఫ్ చైర్మన్, భవనాన్ని తక్షణమే మరమ్మతు పనులు, చేసి ఉపయోగపడే విధంగా చేయాలని, మున్సిపల్ నూతన విశ్రాంతి భవనం మంజూరు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, చైర్మన్ లకు, లక్ష రూపాయలు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ లకు 75 వేలు, మున్సిపల్ కార్పొరేటర్లకు, కౌన్సిలర్లకు, 25 వేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన రసమయి



శంకరపట్నం, జులై 29 (మనం న్యూస్):శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, మొలంగూర్ సర్పంచ్ మూరే అనుష శ్రీనివాస్, వివిధ గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వాగులో గల్లంతైన రైతు మృతి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బోయినపల్లి, వొడితెల

చిగురుమామిడి, జులై 29 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో శుక్రవారం ఎల్లమ్మ వాగులో పడి గల్లంతైన రైతు ఎడెల్లి రాజయ్య మృతదేహం ఆదివారం లభ్యమైంది. ఆయన భౌతిక కాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌లు అక్కడకు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతునికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగులో రాజయ్య గల్లంతైన విషయం తెలుసుకొని హుటాహుటిన అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోయిం





దన్నారు. ఈ దుర్ఘటనలో రాజయ్య మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు, సిద్దిపేట జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కన్నపేట జడ్పీటిసి సభ్యులు భూక్యమంగ, అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బీలు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎడబోయిన తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, చిగురుమామిడి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, నవాబుపేట సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, ఎంపిటిసి సభ్యులు మంకు స్వప్న శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నగర పాలక సంస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం



గోదావరిఖని,జులై 29 (మనం న్యూస్):రామగుండం కార్పొరేషన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం 45 వ డివిజన్‌లో భరోసా బస్తీ బాటను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే సిఎం కేసీఆర్ పాలనలో ప్రతి కార్పొరేషన్ అభివృద్ధి సాధించిందన్నారు.మంత్రి కెటిఆర్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం పట్టణ ప్రగతి ద్వారా ప్రతి నెల కోటి రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు కష్టాలన్నాయని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డివిజన్లు అభివృద్ధికి నోచులేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వారి పాలన సాగిందన్నారు. కేసీఆర్ పాలనలో కార్పొరేషన్లు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము వేణు గోపాల్, దొమ్మేటి వాసు,చెలకలపల్లి సతీష్,కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు కవ్వంపల్లి మద్ధతు



ఇల్లంతకుంట, జులై 29 (మనం న్యూస్)ః సమస్యల పరిష్కారం కోసం గత 24 రోజులు సమ్మె నిర్వహిస్తోన్న గ్రామపంచాయితీ కార్మికులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ మద్ధతు తెలిపారు. శనివారం సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, పాశం రాజేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని..

# గ్రామపంచాయితీ కార్మికుల వంటా వార్పు

జమ్మికుంట, జులై 29 (మనం న్యూస్)ః తమ సమస్యల పరిష్కారం కోసం గత 24 రోజులుగా సమ్మె నిర్వహిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసిస్తూ జమ్మికుంట మండలానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికులు శనివారం వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. స్థానిక గాంధీ చౌరస్తాలో వంటా వార్పు నిర్వహించి రోడ్డుపైనే భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు జెఎసి నాయకులు మాట్లాడుతూ న్యాయబద్ధమైన తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ పాలకుల్లో ఎలాంటి స్పందన రాకపోవడం దురదృష్టకరమన్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక్క ప్రజాప్రతినిధి, నాయకుడు గానీ తమ గోడును పట్టించుకునేందుకు కూడా రావడం లేదని నిరసన తెలిపారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ తమ బాధలను అర్థం చేసుకుని సమస్యల పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి ఎండిగే రవీందర్‌రావు, ఆసాల సారయ్య, కే స్వామి,



మహిపాల్ రెడ్డి ,సంతోష్, పరుశరాములు, రమేష్ ప్రవీణ్, మధుకర్, రాము ,సతీష్ ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాను విద్యాసంస్థల్లోకి అనుమతించకపోవడం సిగ్గుచేటు

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్



మంచిర్యాల, జులై 29 (మనం న్యూస్)ఃప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోకి అనుమతించకూడదని సర్కులర్ జారీ చేయడం సిగ్గుచేటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోవతి సత్తయ్యలు ఒక ప్రకటనలో విమర్శించారు. మీడియాను అనుమతించకపోవడానికి పాఠశాలలో అంతలా ఏం జరుగుతుందని ప్రశ్నించారు. ఇదివరకే ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ అరకొర సౌకర్యాలతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు మీడియాను పాఠశాలల్లోకి అనుమతించకపోతే వాళ్ల ఆగడాలు మితిమీరిపోయే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోకి మీడియాను అనుమతించకపోవడానికి కారణమేంటో ప్రభుత్వం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను హరించే ప్రభుత్వ యత్నాలను జర్నలిస్ట్ సంఘాలు చూస్తూ ఊరుకోవని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్

గోదావరిఖని, జులై 29 (మనం న్యూస్): మంథని వెళ్లే ప్రధాన దారిలో ప్రమాదాల నివారణ కోసం పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం గోదావరిఖని నుండి మంథని వైపు వెళ్ళు దారిలో మిలినియం క్వార్టర్స్ మలుపు వద్ద ప్రయాణించే వాహనాలు సక్రమంగా వెళ్లే విధంగా రోడ్డు మధ్యలో సిమెంట్ దిమ్మెలతో డివైడర్, ట్రాఫిక్ గొడుగును శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు ప్రధాన రహదారి నుండి మంథని కి వెళ్లే రోడ్డు దాటే సమయంలో నెమ్మదిగా వెళ్లాలని, అలాగే ప్రధాన రహదారిపై వచ్చే పెద్ద వాహనాలను గమనిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. పవర్ హౌస్ కాలనీ నుండి కొంత మంది వాహన దారులు దగ్గరగా ఉంటుందని రాంగ్ రూట్ లో ప్రయాణించి ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు. కొంత దూరం ఎక్కువ అయిన కూడా సక్రమ మైన మార్గంలో నే ప్రయాణం చేసి ప్రమాదాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కొన్ని నిమిషాల ఆదా అవుతాయని రాంగ్ రూట్ లో ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగి శాశ్వత వికలాంగులు, ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వివరించారు. కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్



నియమ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు బాయి శ్రీనివాస్, సత్యనారాయణ, లక్ష్మణ్, కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కాంగ్రెస్ ధర్నా



రామకృష్ణాపూర్, జులై 29 (మనం న్యూస్)ఃక్యాతనపల్లి రైల్వే గేట్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఎనిమిది సంవత్సరాలుగా పూర్తి చేయకపోవడాన్నినిరసిస్తూ శనివారం రామకష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎంపి వివేక్ రైల్వే ఓవర్ బ్రిడ్జి కొరకు 32 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 27 కోట్లతో ఓవర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్ నిర్మాణ పనులు మొదలుపెట్టి ఎనిమిదేళ్లు గడిచినా, ఇప్పటివరకు పూర్తి కాలేదన్నారు. ఈ కారణంగా రైల్వే గేటు వద్ద స్థానికులు,ప్రయాణికులు, వాహన దారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందన్నారు. వెంటనే రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య,మేకల శ్రీనివాస్, మెట్ట సుధాకర్,కొట్టే రాజయ్య,రామకృష్ణ,అక్క లచ్చన్న, భూమేష్, మాంతు రవి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా హయాజ్



రాజన్న సిరిసిల్ల, జులై 29 (మనం న్యూస్): సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ హయాజ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న ఆయనకు గ్రేడ్ -1 కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ సిరిసిల్లలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్విoద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## కారుపైకి దూసుకెళ్లిన ఆటో





సుల్తానాబాద్, జూలై 29 మనం న్యూస్ ః కారుపైకి ఆటో దూసుకెళ్లిన సంఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో చేటుచేసుకుంది. సుల్తానాబాద్ రాజీవ్ రహదారి సెంట్‌మేరీస్ హై స్కూల్ సమీపంలో శనివారంలో ఆటో కారు ఢీకొని ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. పెద్దపల్లి వైపుగా వెళుతున్న కారు మీద కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటో అదుసుతప్పి బోల్తా పడింది. ఎస్ఐ-2 అశోక్‌రెడ్డి పోలీస్ బృందంతో సహాయ చర్యలు చేపట్టారు. గాయపడిన వ్యక్తిని స్థాని క ప్రభుత్వ దావ కారకు తరలించారు. పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌కు అంత రాయంకలవకుండారోడ్ క్లియర్ చేయించి,కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మనువాద, ఫాసిస్టు విధానాలను అడ్డుకుందాం

### భారత్ బచావో జిల్లా ఇంచార్జి మనోహర్




మందమర్రి, జులై 29 (మనం న్యూస్)ః దేశంలో, రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న పాలనకు వ్యతిరేకంగా మనువాద, కార్పొరేట్, ఫాసిస్టు విధానాలను అడ్డుకుందామని భారత్ బచావో మంచిర్యాల జిల్లా ఇంచార్జి, రాష్ట్ర కమిటీ సభ్యులు మనోహర్ పేర్కొన్నారు. భారత్ బచావో సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మందమర్రి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం శ్రీకృష్ణ గార్డెన్ లో నిర్వహించనున్న భారత్ బచావో సదస్సును పట్టణ ప్రజలు, మేధావులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉందని, రాజ్యాంగ వ్యతిరేక శక్తులు అధికారాన్ని చేజిక్కించుకొని రాబోయే రోజులలో రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతి తీసుకువస్తామనే సంకేతాలు ఇస్తున్నారన్నారు. చరిత్రలో లోకాయతలు. చార్వాకులు. బుద్ధులు. బసవన్న .కబీర్. వేమన. పోతులూరి వీరబ్రహ్మం తదితరులు మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేవారు రాజ్యాంగంపై ప్రమాణం చేయాలని, మతం పేరు చెప్పి రెచ్చగొట్టే వారికి రాజ్యాంగంలో స్థానం లేదని ప్రజలందరూ ఏకధాటిపై వచ్చి భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మనోహర్, ఇబ్రహీం,సలాం, కొండిల్ల శ్రీనివాస్,మోయ్య రాంబాబు, లక్ష్మణ్, , కలిమ్, విరస్వామి, రాయబారపు కిరణ్ అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



కరీంనగర్ కలెక్టరేట్, జులై 29 (మనం న్యూస్)ః ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియా, విద్యార్థి సంఘాల ప్రతినిధులను రానివ్వద్దని విద్యాశాఖ ఆదేశాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ శనివారం ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారం చేతగాక విద్యార్థి సంఘాలు,మీడియా పై నిషేధం విధిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేసింది ఏమి లేదు కాబట్టే సమస్యలకు నిలయంగా ఉన్న వాటిని విద్యార్థి సంఘాల నాయకులు సందర్శించి పోరాటాలు చేసి, మీడియా కవరేజ్ చేస్తే ఎక్కడ ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందోనని కెసిఆర్ ప్రభుత్వం జంకుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించకుండా మౌలిక సదుపాయాలు కల్పించకుండా, బడ్జెట్ లో కనీస నిధులు కేటాయించకుండా , ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా, ప్రస్తుత వర్షాలకు చెరువులను కుంటలను తలపిస్తున్న శిథిలావస్థకు చేరిన పాఠశాలలను పట్టించుకోని వాటిని అధునీకరించని బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసిన, ఎన్ని కేసులు పెట్టిన ఆగేది లేదని మణికంఠ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామరపు వెంకటేష్, మచ్చ రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిపల్లి హేమంత్, నగర వర్కింగ్ అధ్యక్షుడు నునవత్ శ్రీనివాస్, నగర నాయకులు సందీప్ రెడ్డి, బానోత్ సంపత్,వినయ్ రెడ్డి, అడపా సాయి కృష్ణ, సచిన్ తదితరులు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..సంచార ఆరోగ్య శిబిరం



కరీంనగర్, జులై 29 (మనం న్యూస్)ః ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వీర బ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమంలో శనివారం సంచార ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.కేశవరెడ్డి, సెక్రటరీ ఉట్కూరి రాధాకష్ణారెడ్డి, ట్రెజరర్ పి.శ్రీహరి రెడ్డి, డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 48 మంది దీర్ఘకాలిక వ్యాధులున్న వృద్ధులకు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఆస్పత్రికి రాలేని వృద్ధుల కోసం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిమోట్ ఏరియాల్లోని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వృద్ధులు, అనాథలకు సేవలందించేందుకు ఈ యూనిట్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.



## ప్రయాణికుల కోసం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసిన హెడ్ కానిస్టేబుల్

గోదావరిఖని, జులై 29 (మనం న్యూస్):బస్సుల కోసం ఎదురు చూసే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేందుకు వీలుగా తన సొంత ఖర్చుతో రామగుండం ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయించారు. రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ శనివారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతిరోజు తను విధులు నిర్వహించే బంగ్లా ఏరియా వద్ద గంటల తరబడి నిలుచుని ఇబ్బందులకు గురి అవుతున్న ప్రయాణికులను చూసి చలించిన లింగమూర్తి తన సొంత ఖర్చుతో సిమెంటు బల్లలను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఇంతకు ముందు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఆయన ఇతరులకు ఆదర్శంగా నిలిచారని, భవిష్యత్ లో కూడ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, ఆయనకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

## కుల మతాలకు అతీతమే మోహర్రం పండుగ

### ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు



ఎలిగేడు,జూలై 29 మనం న్యూస్ ః కులమతాలకు అతీతంగా హిందూ,ముస్లిం లు కలిసి జరుపుకునే పండుగ మోహరం పండుగ అని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామాల్లో పిరిల పండుగ ఊరేగింపులో పాల్గొని ఎంపీపీ దంపతులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగనిరతికి సహనానికి గుర్తింపుగా హింధు,ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివారంపేటలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



రామగిరి,జూలై 29 మనం న్యూస్ : రామగిరి మండలంలోని ఆదివారంపేట గ్రామానికి చెందిన ఏలువక రామయ్య సంవత్సరికం కార్యక్రమంలో శనివారం మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం రామయ్య కుమారులు ఏలువాక కుమారస్వామి వెంకటేష్‌లను పరామర్శించారు. శ్రీధర్‌బాబు వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,ముత్తారం,రామగిరి మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట చంద్రయ్య,దొడ్ల బాలాజీ,నాయకులు బర్ల శ్రీనివాస్,బండారి సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని విమర్శించుకోవడం మానుకోవాలి

### కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్



జగిత్యాల, జులై 29 (మనం న్యూస్): నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవమున్న ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిపై విమర్శలు చేయడం మానుకోవాలని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ భోగ శ్రావణికి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో సూచించారు. జీవన్ రెడ్డి ఉన్నతవర్గంలో జన్మించినప్పటికి ఆయన బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో బలహీన వర్గాలకు ప్రాధాన్యత దక్కేందుకు రాజకీయాలకతీతంగా కృషి చేయాల్సిన తరుణంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న జీవన్ రెడ్డిని సమర్థించవలసిందిపోయి, విమర్శించడం మానుకోవాలని వెంకటేశ్ గౌడ్ హితవు పలికారు.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు వెల్లువ

### దేవాలయ అభివృద్ధికి పాటుపడుతున్న పులువురు దాతలు

సుల్తానాబాదజూలై 29 మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో పూసాల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయానికి 200 సంవత్సరాల అతి పురాతన పూర్వ చరిత్ర కలిగి ఉంది దేవాలయం శిథిలవస్థకు చేరుకోవడంతో పూసాల గ్రామానికి చెందిన పలువురు ముందుకు వచ్చి పునర్నిర్మాణ కమిటీ వేసి దేవాలయ అభివృద్ధికి భక్తులు దాతలు సేవా తత్పరులు అభివృద్ధి దాతలు ముందుకు రావాలని కోరిన వెంటనే దేవాలయ అభివృద్ధిలో తమ యొక్క భాగస్వామ్యం ఉండాలన్న లక్ష్యంతో పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళాలను అందజేస్తున్నారు.సుల్తానాబాద్ పట్టణం





పూసల రోడ్డు గణేష్‌నగర్‌కు చెందిన కట్ల అరుణ సంపత్ ఆదర్శ దంపతులు 25 వేల రూపాయల విరాళాన్ని దేవాలయ అభివృద్ధికి అందజేశారు. అంతేకాకుండా పూసాల గ్రామానికి చెందిన ఆదర్శ దంపతులు ఉస్తేమే ఉమా లక్ష్మీనారాయణ 25 వేల రూపాయలను అందజేశారు. పూసాల గ్రామానికి చెందిన మరో ఆదర్శ దంపతులు పూసాల అన్నపూర్ణ సాంబమూర్తిలు 10 వేల రూపాయలను విరాళాలంగా అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆశాలు,దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యువనేత పురం రమణ,ఉస్థెం రవీందర్,ఆలయ కమిటీ అధ్యక్షులు కోట రంగారెడ్డి విరాళాలు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 29 (మనం న్యూస్): జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ ప్రాంతాలతో పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని, ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు అత్యవసర సేవలందించేందుకు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సహాయం కోసం 63046 86505 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రాణహిత నదితో పాటు పెద్దవాగు ఉదృతంగా ప్రవహిస్తున్నందున అధికార యంత్రాంగం ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అ వాంఛనీయఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి

### - టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్‌గౌడ్

### - సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డుల ద్వారా విన్నపం



పెద్దపల్లి,జూలై 29(మనం ప్రతినిధి) : జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేయాలని,హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రుల్లో పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం(టియూడబ్ల్యూజే ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్: కుమార్‌గౌడ్ సీఎం కేసీఆర్ ను కోరారు.టీయూడబ్ల్యూజే (ఊజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆయన శనివారం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ దాస్ అశోక్,దాడుల నివారణ కమిటీ జిల్లా కో కన్వీనర్ చింతకింది చంద్రమొగిలి సంఘం సభ్యులతో కలిసి సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డుల ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా బుర్ర సంపత్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన భూమిక అత్యంత కీలకమైనదన్నారు. ఉద్యమ నేతగా జర్నలిస్టులను ఎన్నోసార్లు ప్రశంసించిన ఆయన సీఎంగా ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకస్మాత్తుగా అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక అర్థాంతరంగా మృత్యువాత పడుతున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ పెద్దపల్లి పట్టణ,మండల అధ్యక్షుడు వీరమల్ల విద్యాసాగర్‌రావు,ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,కోశాధికారి కొమిరిశెట్టి శ్రీనివాస్,బెజ్జంకి నరేష్,కేతిరెడ్డి,ప్రవీణ్‌రెడ్డి,బొనాల నాగరాజు,కలవేన రాజేందర్,కన్నూరి ఆంజనేయులు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
మంచిర్యాల జిల్లా: మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్షెటిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,
ఆసిఫాబాద్ జిల్లా: కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపెల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
నిర్మల్ జిల్లా: నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా
ఆదిలాబాద్ జిల్లా: అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076